క్లుప్తంగా

బోర్‌మోటర్ ఏర్పాటు



బోర్‌మోటార్‌ను బిగిస్తున్న సిబ్బంది

రామగిరి: మండలంలోని కల్వచర్ల గ్రామ శివారులోని తాటి వనంలోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద సర్పంచ్ గంట పద్మ ఆధ్వర్యంలో గురువారం బోర్‌కు మోటార్‌ను అమర్చారు. పంచాతీ పాలకవర్గ సభ్యురాలు బూరుగు సుమలత, గౌడసంఘం సభ్యులు విన్నపం మేరకు ఆలయం ఆవరణంలో బోర్‌మోటార్ ఏర్పాటుచేసినట్లు ఆమెతెలిపారు. ఇందుకు గౌడ సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వేము కనుకయ్య, పంచా యతీ పాలకవర్గ సభ్యులు పాట్యాల లావణ్య, గౌడ సంఘం అధ్యక్షుడు రాజేందర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు ముత్యం సతీశ్‌గౌడ్, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా బీఆర్ఎస్



చెక్కు అందిస్తున్న జెడ్పీ చైర్మన్ పుట్ట మధు

రామగిరి: ప్రతీ పేద కుటుంబానికి బీఆర్ఎస్ సర్కార్ అండగా నిలుస్తోందని జెడ్పీచైర్మన్ పుట్టమధు పేర్కొన్నారు. రామగిరి మండలం రత్నాపూర్‌కు చెందిన సందేవేన శంకర్ గతేడాది విద్యుత్ షాక్‌తో మృతి చెందగా మంజూరైన రూ.5 లక్షల చెక్కును మృతుడి భార్య కోమలతకు గురువారం అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ పల్లె ప్రతిమ, మంథని ఎంపీపీ కొండా శంకర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, ఎంపీటీసీ ధర్మల రాజసంపత్, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ.ఇబ్రహీం, ఉపసర్పంచ్ దుబ్బాక సత్య రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తగరం శంకర్ లాల్, భాద్రపు ప్రశాంత్, సందేవేన కుమార్, చందుపట్ల ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేత్ర, అవయవదానానికి యువత ముందుకురావాలి



అభినందన పత్రాన్ని అందిస్తున్న కమిషనర్

కోల్‌సిటీ: నేత్ర, అవయవ, శరీరదానం చేయడానికి యువత ముందుకు రావాలని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి.సుమన్‌రావు పిలుపునిచ్చారు. గోదావరిఖని ప్రశాంత్‌నగర్‌కు చెందిన లైసెన్స్‌డ్ ఇంజనీర్ ఏర్పాటుచేసుకున్న వీఐడీ కన్‌స్ట్రక్షన్ అండ్ ప్లానర్స్ కార్యాలయం గురువారంతో మూడేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా, తన మరణానంతరం నేత్ర, అవయవదానం చేయడానికి అంగీకారం తెలిపారు. వినోద్ తీసుకున్న నిర్ణయాన్ని మున్సిపల్ కమిషనర్ అభినందించారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన



పనులు పరిశీలిస్తున్న మార్కెట్ చైర్మన్

యైటింక్లయిన్‌కాలనీ: గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా బీఆర్ఎస్ పనిచేస్తోందని కమాన్‌పూర్ మార్కెట్‌కమిటీ చైర్మన్ దాసరి రాజలింగు అన్నారు. రామగిరి మండలం సుందిళ్లలో సీసీ రోడ్డుపనులను పరిశీలించి మాట్లాడారు. రైతులు పంటపొలాలకు వెళ్లేందుకు రూ.15 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులను పరిశీలించి కాంట్రాక్టర్‌కు పలుసూచనలు చేశారు. త్వరగా రోడ్డుపనులు పూర్తిచేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ దాసరిలక్ష్మి, పంచాయతీరాజ్ మంథని డీఈ జనార్దన్, ఎంపీడీవో రమేశ్, ఏఈ మల్లేశ్, ఎంపివో భాస్కర్, కార్యదర్శి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన జేఈఈకి సన్మానం

రామగిరి: సింగరేణి సంస్థ ఆర్జీ3, ఏపీఏ ఏరియాలోని సివిల్ విభాగంలో జూనియర్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్(జేఈఈ)గా విధులు నిర్వహిస్తూ ఉద్యోగవిరమణ పొందిన పి.రవీందర్ దంపతులను గురువారం ఆర్జీ3, ఏపీఏ జీఎంలు తన్నీరు వెంకటేశ్వరరావు, కొప్పుల వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సెంటినరీకాలనీలోని సీఎస్‌సీవోఏ క్లబ్‌లో ఆర్జీ3, ఏపీఏ ఏరియాల అధికారుల సంఘం ఆధ్వర్యంలో రవీందర్ దంపతులకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించి జ్ఞాపికలు అందించారు. అధికారుల సంఘం అధ్యక్షుడు మత్స్యగిరి నరేందర్, ఏరియా ఇంజినీర్ పి.ఎలీషా, ఎస్ఓటూ జీఎం జి.రఘుపతి, ఎస్ఈ (సివిల్)పద్మరాజు, సంఘంసభ్యులు ఉన్నారు.

వెల్లువెత్తిన నిరసనలు



మంథనిలో కార్యకర్తల నిరసన

- గ్యాస్ ధరలు తగ్గించాలని బీఆర్ఎస్ ధర్నా

ధర్మారం/కమాన్‌పూర్/రామగుండం/మంథని: పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గాల వ్యాప్తంగా గురువారం కేంద్ర ప్రభుత్వం సిలిండర్ ధరల పెంపును నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు. ధర్మారం మండలం ఎర్రగుంటపల్లి రాష్ట్ర రహదారిపై బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాసూరి శ్రీధర్ ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. ప్రధాని మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కమాన్‌పూర్‌లో మహిళలు కట్టెల పొయ్యిమీద వంటచేసి నిరసన తెలిపారు. మంథనిలో బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో గ్యాస్ సిలిండర్ ఉంచి నిరసన తెలిపారు. గ్యాస్ ధరలు తగ్గించాలని కోరారు.



కట్టెల పొయ్యిపై వంట చేస్తున్న మహిళలు

అంగన్‌వాడీల ఆందోళన



ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

మంథని: అంగన్‌వాడీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర వ్యాప్త నిరసనలో భాగంగా గురువారం మంథనిలో ఆందోళన నిర్వహించారు. స్థానిక కళాశాల మైదానం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించారు. అనంతరం తమ డిమాండ్లను పరిష్కరించాలని ఆర్డీవో వీరబ్రహ్మచారికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు హాజరై మాట్లాడారు. ఐసీడీఎస్‌లో పనిచేస్తున్న అంగన్‌వాడీలకు చట్టప్రకారం గ్రాడ్యూటీ, పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పును అమలుచేయడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేశ్, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వనజారాణి, నాయకులు కేశవ, సుగుణ, చంద్రకళ, కృష్ణకుమారి, స్వరూప, సులోచన తదితరులు ఉన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



భూపతిపూర్‌లో శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

సుల్తానాబాద్‌రూరల్: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు సుల్తానాబాద్ మండలంలోని భూపతిపూర్, బొంతకుంటపల్లి, నర్సయ్యపల్లి గ్రామాల్లో, ఎలిగేడు మండలం రాములపల్లిలో ఎంజీఎన్ఆర్ ఈజీఎస్, సీడీపీ నిధులతో చేపట్టిన సీసీరోడ్లు, కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణాలకు గురువారం ఎమ్మెల్యే శంకస్థాపన చేశారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు కవ్వంపల్లి జమున, అనిత, లావణ్య, ఎంపీపీ బాలాజీరావు, సింగిల్‌విండో చైర్మన్ సందీప్‌రావు, ఎంపీపీ తానిపర్తి స్రవంతి, జెడ్పీవైస్ చైర్మన్ మండిగ రేణుక, సింగిల్‌విండో చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, సర్పంచులు సౌమ్య, విజయేందర్‌రెడ్డి కొండయ్య, ఐలయ్య, కొండాల్‌రెడ్డి, స్వప్న, కావేరి ఎంపీటీసీలు, వార్డుసభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, వివిధశాఖల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలి



కలెక్టరేట్ ఎదుట వర్కర్లతో కలిసి నిరసన

పెద్దపల్లిరూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో అందించే కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలని మధ్యాహ్నభోజన వర్కర్ల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసాల రమేశ్ డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన వర్కర్లపై ఆర్థికభారం పడుతోందంటూ గురువారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ప్రభుత్వం చెల్లిస్తున్న బహిరంగ మార్కెట్ ధరకు చాలా వ్యత్యాసం ఉందన్నారు. అందుకే ప్రభుత్వమే కోడిగుడ్లను సరఫరాల చేయాలని డిమాండ్ చేశారు. వర్కర్లకు చెల్లించాల్సిన గౌరవవేతన బకాయిలను కూడా వెంటనే చెల్లించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సుమలత, రాజేశ్వరి, భాగ్యలక్ష్మి, సుజాత, వెంకటలక్ష్మి, మౌనిక, ఓదమ్మ, రాధమ్మ, కోటమ్మ, కొమురమ్మ తదితరులున్నారు.

కృష్ణవేణి వికాస్ కళాశాల వార్షికోత్సవం



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

గోదావరిఖనిటౌన్: పట్టణంలోని ప్రశాంతినగర్‌లో కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల వార్షికోత్సవాన్ని స్థానిక బృందావన్ గార్డెన్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి డాక్టర్ క్యాస శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యనందిస్తున్న కళాశాల యాజమాన్యాన్ని ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం జేఈఈ 2023లో మెరిట్ సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను సన్మానించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ నాగండ్ల రవికుమార్, ప్రిన్సిపాల్ ఎం.వెంకన్న, అకాడమిక్ ప్రిన్సిపాల్ ఎస్.తిరుపతిరెడ్డి, వైస్‌ప్రిన్సిపాల్ బి.శివకుమార్, విద్యార్థులు, తల్లిదండ్రులు, లెక్చరర్లు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించి గుర్తింపు పొందాలి



క్రికెట్‌టోర్నీని ప్రారంభిస్తున్న నిర్వాహకులు

ఎలిగేడు: యువత క్రీడల్లో రాణించి మంచి గుర్తింపు పొందాలని మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ నరినేని సుధాకర్‌రావు, సర్పంచ్ కావేరి అన్నారు. ఎలిగేడు మండలలలోని ధూళికట్టలో కరీంనగర్ ఉమ్మడి జిల్లాస్థాయి ఫ్రెండ్‌షిప్ క్రికెట్ టోర్నీని ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో మానసికోల్లాసం, శారీరక ధారుఢ్యం పెంపొందుతుందన్నారు. స్నేహభావం ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సావిత్రమ్మ, మాజీ ఎంపీటీసీ గొల్లె భూమేశ్, బీఆర్ఎస్ నాయకులు ఇరుగురాల తిరుపతి, టోర్నీ ఆర్గనైజర్లు మేరుగు రాజు, కుందేళ్ల ఓదెలు, మల్లేశం క్రీడాకారులు పాల్గొన్నారు.

హోమియో వైద్యంపై ప్రజల్లో విస్తృత ప్రచారం



మక్కాన్‌సింగ్‌కు కరదీపిక అందజేస్తున్న డాక్టర్

రామగుండం: ఇటీవలి కాలంలో దీర్ఘకాలిక వ్యాధుల బారినపడే వారి సంఖ్య పెరుగుతుండడంతో తక్కువ ధరతో శాశ్వతంగా వ్యాధిని నిర్మూలించే హోమియో మందుల వాడకంపై ఆయూష్ విభాగం విస్తృత ప్రచారం చేస్తోంది. ఇందులో భాగంగా గురువారం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్‌ఠాకూర్‌కు హోమియో మండల వైద్యాధికారి డాక్టర్ వినయకుమారి కరపత్రం అందించి వైద్యంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిరిశెట్టి సతీశ్, సాదు రమేశ్, ఈదునూరి హరిప్రసాద్, సింగం కిరణ్‌కుమార్‌గౌడ్, చాంద్‌పాషా తదితరులున్నారు.

సమగ్ర విచారణ జరిపించాలి



మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

గోదావరిఖనిటౌన్: గోదావరిఖని మార్కండేయకాలనీలోని ఓ కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థులు చెల్లించిన రూ.40 లక్షల ఫీజులను ఎత్తుకెళ్లిందని దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రేణికుంట్ల ప్రీతం డిమాండ్ చేశారు. విద్యార్థుల ఫీజుల చెల్లింపు విషయమై యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులను ఫీజులు కట్టాలని యాజమాన్యం ఒత్తిడి చేస్తే ఊరుకునేది లేదన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు అధైర్యపడొద్దన్నారు. ఇంత జరుగుతున్నా యాజమాన్యం స్పందించకపోవడం విచారకరమన్నారు. సంబంధిత అధికారులు చొరవ చూపి సమగ్ర విచారణ జరిపి తల్లిదండ్రుల్లో నెలకొన్న అయోమయాన్ని తొలగించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ధనాల దినేశ్, గాజుల పునీంద్ర పాల్గొన్నారు.

బైక్ పైనుంచిపడి కండక్టర్ మృతి

మానకొండూర్: మండలంలోని గంగిపల్లి గ్రామానికి చెందిన కండక్టర్ ఆనందరాములు (52) బైక్ అదుపుతప్పడంతో కింద పడి మృతి చెందాడు. కరీంనగర్ ఆర్టీసీ 2 డిపోలో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తు ఆనందరాములు గురువారం మండలంలోని ఊటూరు గ్రామంలోని ఓ కార్యక్రమానికి వెళ్లి రాత్రి తిరిగి వస్తుండగా ఊటూరు శివారులోనే ప్రమాదానికి గురయ్యాడు, తలకు తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు కమార్తెలు, కుమారుడు, భార్య ఉన్నారు.

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన రైతు మృతి

వీణవంక: మండలంలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన రైతు ముదిగంటి శ్రీకాంత్(39) అప్పుల బాధతో పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు తనకున్న మూడెకరాలతో పాటు మరో తొమ్మిది ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని వరి సాగు చేశాడు. చేను ఏపుగా పెరిగినా చీడ పురుగులు ఆశించాయి. నివారణకు పురుగుల మందులు పిచికారీ చేసిన ఫలితం లేకపోవడంతో సుమారు రూ. 8లక్షల వరకు అప్పులయ్యాయనే మనస్థాపంతో బుధవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగాడు. చుట్టుపక్కలవారు గమనించి కరీంగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడని, మృతుడి తల్లి ముదిగంటి శోభ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

బ్యాంక్ ఎదుట అగ్ని ప్రమాదం

జమ్మికుంట: పట్టణంలోని ఎస్‌బీఐ బ్యాంక్‌ను ఆనుకొని ఉన్న ఖాళీ స్థలంలో గురువారం ఉదయం మంటలు చెలరేగాయి. పక్కనే ఉన్న టీ స్టాల్ యాజమాని బ్యాంక్ అధికారులకు, ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించాడు. ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్‌సిబ్బంది బ్యాంక్ ప్రధాన గేటు వైపు మంటలు రాకుండా మంటలను అదుపుచేయడంతో పెను ప్రమాదం తప్పిందని అందరూ ఊపిరి పీల్చుకున్నారు. మంటలు ఎలా వ్యాపించాయి అనే విషయం తెలియడం లేదని అధికారులు, స్థానికులు ఆందోళన చెందారు. ఈవిషయం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.

హార్టికల్చర్ పాలిటెక్నిక్ వైస్ ప్రిన్సిపాల్‌గా నవీన్‌కుమార్



రామగిరి: మండలంలోని సెంటినరీకాలనీ శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం హార్టికల్చర్ పాలిటెక్నిక్ వైస్‌ప్రిన్సిపాల్‌గా బి.నవీన్ కుమార్ గురువారం విధుల్లో చేరారు. ఇక్కడ వైస్ ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న ప్రభావతిని హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ ద్రాక్ష పరిశోధన కేంద్రానికి బదిలీ చేశారు. నవీన్‌కుమార్‌కు కళాశాల అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

మహిళలకు ఆటల పోటీలు



మాట్లాడుతున్న అధ్యక్షురాలు పద్మనారాయణ

గోదావరిఖనిటౌన్: ఈనెల 8న అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా 4న సింగరేణి మహిళా ఉద్యోగిణులకు, గృహిణులకు, మహిళలకు స్థానిక జీఎంకాలనీ గ్రౌండ్‌లో వివిధ రకాల ఆటలపోటీలు నిర్వహిస్తున్నట్లు సింగరేణి సేవాసమితి అధ్యక్షురాలు పద్మనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆర్‌జీ-1లో సమావేశం నిర్వహించారు కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ లక్ష్మీనారాయణ, సేవా కోఆర్డినేటింగ్ ఆఫీసర్ బంగారు సారంగపాణి తదితరులు పాల్గొనారు.

సీసీ రోడ్ల నిర్మాణంతో పల్లెల్లో ప్రగతి



భూమిపూజ చేస్తున్న సర్పంచ్ మల్లేశం

జూలపల్లి: గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణంతో పల్లెలు ప్రగతి పథంలో పయనిస్తాయని మండలాధ్యక్షురాలు కూసుకుంట్ల రమాదేవి అన్నారు. మండలంలోని అబ్బాపూర్‌లో బొంగాని తిరుపతి ఇంటి నుంచి మార్కొండ నర్సయ్య ఇంటివరకు రూ.20 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మిస్తున్న సీసీరోడ్డుకు సర్పంచ్ ఈర్ల మల్లేశంతో కలిసి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ దండె వెంకటేశం, ఉపసర్పంచ్ నాగిరెడ్డి రాజవ్వ, వార్డు సభ్యులు లక్ష్మారెడ్డి, రాజు, మహేందర్ తదితరులు ఉన్నారు.

ఆధార్ అనుసంధానించాలి

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని పలు గ్రామాల రైతులు పీఎం కిసాన్‌యోజన పరిహారం పొందేందుకు ఎన్‌పీసీఐకి ఆధార్‌కార్డులు అనుసంధానించిన వారికే పథకం వర్తిస్తుందని ఏవో భూక్యరాంబాబు తెలిపారు. ఈమేరకు గురువారం అంతర్గాం మండల పరిధిలోని అంతర్గాం-5, బ్రాహ్మణపల్లి-19, గోలివాడ-19,లింగాపూర్-4, ముర్మూర్-8, రాయదండి-12, ఎల్లంపల్లి-21 మంది రైతులు తమ దరఖాస్తులు పూర్తిచేసి కార్యాలయంలో అందించినప్పటికీ ఎన్‌పీసీఐకి మ్యాపింగ్‌కు ఆధార్ అనుసంధానించకపోవడంతో పీఎం కిసాన్ పథకానికి అనర్హులుగా ప్రకటించారని వీటికి సంబంధించి కార్యాలయంలో దరఖాస్తు అందించాలన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

పాలకుర్తి: మండలంలోని బామ్లా నాయక్ తండాలో అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిపాలై చికిత్సపొందిన వారికి గురువారం సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. బాదావత్ రాములుకు రూ.14,500, ఇస్లావత్ శ్రీనివాస్‌కు రూ.22,500, అంజలికి రూ.22వేలు విలువైన చెక్కులను సర్పంచ్ బదావత్ రాజునాయక్ అందించారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు శారద, జైపాల్, సామ్యేల్, రాజు, సమ్మక్క, తిరుపతి పాల్గొన్నారు.

ముగిసిన 'కంటివెలుగు' వైద్యశిబిరం

రామగిరి: ముత్తారం మండలం పారుపల్లిలో గురువారం 'కంటివెలుగు' వైద్యశిబిరం ముగిసింది. గ్రా మంలో దాదాపు 10 రోజులు నిర్వహించి 930 మంది గ్రామస్తులకు కంటిపరీక్షలు చేసి అవసరమైన వా రికి కళ్లద్దాలు పంపిణీచేశారు. 173 మందిని ఆపరేషన్‌కు పంపించినట్లు 'కంటివెలుగు' క్యాంప్ ఆఫీసర్ డాక్టర్ కొట్టెకుమార్ తెలిపారు. శుక్రవారం మండ లంలోని అడవిశ్రీరాంపూర్‌లో 'కంటివెలుగు' శిబిరా న్ని ప్రారంభించనున్నట్లు ఈ అవకాశాన్ని గ్రామస్తు లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రెండు గ్రామాల్లో కంటివెలుగు పరీక్షలు

జూలపల్లి: మండలంలోని పెద్దాపూర్, కాచాపూర్ గ్రామాల్లో గురువారం నిర్వహించిన 'కంటివెలుగు' వైద్యశిబిరాలకు అనూహ్య స్పందన లభించింది. కా చాపూర్‌లో 149 మందికి వైద్యపరీక్షలు చేసి 62 మందికి కళ్లద్దాలు అందించారు. పెద్దాపూర్‌లో 141 మందికి వైద్యపరీక్షలు చేసి 32 మందికి అద్దాలు పంపిణీ చేశారు. వైద్య శిబిరంలో వైద్యులు రత్నాకర్, లహరి క, ఏఎన్ఎంలు సరిత, అరుణ, ఆశాలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సృజనాత్మకతను వెలికితీసేందుకు సైన్స్‌ఫేర్



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రామగిరి: విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు సైన్స్‌ఫేర్(వైజ్ఞానిక ప్రదర్శన)లు ఎంతోగానో ఉపయోగపడతాయని కల్వచర్ల క్లస్టర్ నోడల్ ఆఫీసర్ బి.వనజాదేవి పేర్కొన్నారు. మండలంలోని కల్వచర్ల ప్రభుత్వ పాఠశాలలో గురువారం నిర్వహించిన సైన్స్‌ఫేర్‌ను ఆమె సందర్శించి మాట్లాడారు. తరగతి గదుల్లో విద్యార్థులు ప్రదర్శించిన 25 రకాల ప్రాజెక్టులను పరిశీలించి వాటి పనితీరు, ఉపయోగాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు మరిన్ని ప్రాజెక్టులు తయారు చేసి ప్రదర్శించేందుకు ఉపాధ్యాయులు సహాయసహకారాలు అందించాలని సూచించారు.హెచ్ఎం సీహెచ్. చంద్రశేఖర్‌రెడ్డి ఉపాధ్యాయుల, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫైలేరియా బాధితులకు సామగ్రి పంపిణీ



సామగ్రిని అందిస్తున్న డాక్టర్ సంతోష్‌కుమార్

సుల్తానాబాద్/జూలపల్లి: ఫైలేరియా బాధితులకు రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న సామగ్రిని డాక్టర్ సంతోష్‌కుమార్ అందించారు. గురువారం సుల్తానాబాద్ పట్టణంలో పలువురు ఫైలేరియా బాధితులకు ఎంఎండీపీ కిట్లు అందించారు. వ్యాధులు తగ్గించేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని బాధితులు వైద్యసిబ్బందికి సహకరించాలని కోరారు. జూలపల్లి మండలంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి సంపత్‌రెడ్డి ఎంఎండీపీ కిట్లు అందించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాలతో 47 మంది బోధకాలు వ్యాధిగ్రస్తులకు అవసరమైన కిట్లను అందించామన్నారు. సీహెచ్‌వో మహ్మద్ ఖలీం, నోడల్ పర్సన్ అనంతరావ్, హెచ్ఈఓ శ్రీనివాస్‌రెడ్డి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఉన్నారు.

రైతులను సంఘటితం చేసేందుకే రైతు వేదికలు



రైతువేదికను పరిశీలిస్తున్న రాయలింగు

కమాన్‌పూర్: రైతులను సంఘటితం చేసేందుకు రాష్ట్రప్రభుత్వం రైతు వేదికలు ఏర్పాటుచేసిందని కమాన్‌పూర్ మార్కెట్‌కమిటీ చైర్మన్ దాసరి రాయలింగు అన్నారు. మండలంలోని నాగారంలో రూ. 22 లక్షలతో నిర్మించిన రైతువేదిక భవనాన్ని గురువారం పరిశీలించారు. ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని ఏఈవో సురేశ్‌కు సూచించారు. రైతువేదికల్లో వ్యవసాయాధికారులు నిరంతరం అందుబాటులో ఉంటారని పంటల సాగు విధానం, తీసుకోవాల్సిన సలహాలు సూచనలు రైతులు వెళ్లి తెలుసుకునేందుకు రైతువేదికలు ఏర్పాటు చేసిందన్నారు. చైర్మన్ వెంట బీఆర్ఎస్ నాయకులు కొమురయ్య, దేవిలక్ష్మి నర్సయ్య తదితరులు ఉన్నారు.

పర్సు అప్పగింత



పర్సు అప్పగిస్తున్న టూటౌన్ పోలీసులు

యైటింక్లయిన్‌కాలనీ: పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం నిర్వహిస్తున్న తృతీయ పుష్కరోత్సవ కార్యక్రమానికి మంచిర్యాలకు చెందిన అరుణ అనే మహిళ మంచిర్యాల నుంచి గోదావరిఖని మీదుగా కాలనీకి వెళ్తున్న బస్సులో ప్రయాణించింది. ఈక్రమంలో బస్సులో పర్సుమర్చిపోయి కాలనీకి చేరుకుంది. చేతిలో పర్సు కనిపించకపోవడంతో ఆలయం వద్దనున్న టూటౌన్ పోలీసులకు సమాచారం అందించింది. స్పందించిన పోలీసులు ఆమె వద్దనున్న బస్ టికెట్ ఆధారంగా సంబంధిత డిపో మేనేజర్‌కు ఫోన్‌చేసి కండక్టర్‌కు సమాచారం అందించారు. దీంతో బస్సులో వెతుకగా రూ.3వేల నగదు గల పర్సు దొరకడంతో కాలనీకి పంపించారు. పర్సును సదరు మహిళకు ఆలయం ఆవరణంలో టూటౌన్ రెండో సీఐ ఎండీ. అఫ్జలోద్దీన్, ఎస్సై కళాధర్‌రెడ్డి అందించడంతో సదరు మహిళ కృతజ్ఞతలు తెలిపారు.

ఆలయంలో నూతన విగ్రహాలకు క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న ఆలయ కమిటీ చైర్మన్

సుల్తానాబాద్: మండలకేంద్రంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో నూతన విగ్రహాల ఏర్పాటుకు అర్చకులు వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు చేశారు. నవగ్రహాలను పూజించి క్షీరాభిషేకం చేశారు. ఆలయంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన హోమంలో ఆలయకమిటీ చైర్మన్ పల్లా మురళీధర్ పూజలు చేసి విగ్రహాలను ప్రతిష్ఠించారు. శుక్రవారం రాత్రి నిర్వహించే రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి కల్యాణానికి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందించారు.